మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## పది పరీక్షలు షురూ...తొలిరోజు

# ప్రశాంతం..!



పరీక్ష రాయడానికి వెళ్తున్న విద్యార్థిని



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 18 ప్రభాతవార్త:** పదో తరగతి వార్షిక పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం జిల్లా వ్యాప్తంగా 59 పరీక్ష కేంద్రాల్లో తొలి రోజు తెలుగు ప్రథమ భాష పరీక్షకు 10532 మంది విద్యార్థులకు 10513 మంది విద్యార్థులు హజరు కాగా 19 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని జిల్లా విద్యాధికారి డాక్టర్ ఎం.గోవిందరాజులు తెలిపారు. తొలి రోజు పరీక్షలకు విద్యార్థులు తల్లిదండ్రులతో వారి వారి బంధువులతో పరీక్ష కేంద్రాలకు గంట ముందే చేరుకున్నారు. జిల్లా కేంద్రం బిజినపల్లి మండలంలోని పరీక్ష కేంద్రాలను డీఈఓ సందర్శించి తనిఖీ చేశారు. ప్రభుత్వ పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్‌రావు, జిల్లా వ్యాప్తంగా ఫ్లయింగ్ సా ్క్వడ్స్ బృందాలు వివిధ మండలాల్లోని 34 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలో ఎక్కడ డిబార్‌కు కానీ మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా 99.8 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హజరయ్యారు. జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడంతో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడలేదన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల లోపు జిరాక్స్ కేంద్రాలను మూసివేశారు. జిల్లాలో తొలి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు డీఈఓ పేర్కొన్నారు.

## పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**వనపర్తి టౌన్ మార్చి 18 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలో సోమవారం నుండి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలను ప్రశాంత వాతవరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు ఎంతమంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని సూపరిటెండెంట్ ఉమాదేవిని అడిగి తెలుసుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్.




## పదోతరగతి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలి...

**ఎలాంటి లోటుపాట్లు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలి**


**ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి పంపాలి**

**సెల్‌ఫోన్‌లను అనుమతించవద్దు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**



విద్యాశాఖ అధికారులతో, ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్నా కలెక్టర్

**గద్వాల ప్రతినిధి మార్చి 18 ప్రభాతవార్త:** మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా పగడ్బందీగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 41 పరీక్షా కేంద్రాలలో మొదటి రోజు 10 వతరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మొత్తం 7212 మంది విద్యార్థులు పరీక్షకు హజరు కావాల్సి ఉండగా, 7179 మంది పరీక్షకు హజరైనారని, మిగితా 33 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉండాలని సూచించారు. భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాత లోనికి పంపాలని, సెల్‌ఫోన్‌లను అనుమతించవద్దని తెలిపారు. ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జాబు పత్రాలను సరియైన భద్రత మధ్య స్కార్టుతో తరలించాలని అన్నారు.



# ఇక సమరమే..!

**రాష్ట్రంలో అధికార బలం వర్సెస్ మోడీ మానియా..**

**గెలుపే లక్ష్యంగా పార్టీల అడుగులు**

**మహబూబ్‌నగర్‌లో నేటి నుంచి బీజేపీ ఎన్నికల ప్రచారం**

**7అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలు..**

**ఎంపీ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్‌లో అభ్యర్థిని ప్రకటించని కాంగ్రెస్**

**మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 18, ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలో ఎన్నికల సందడి ప్రారంభమైంది. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఆయా పార్టీలో జోష్ పెంచాయి. మహబూబ్‌నగర్‌లో మూడు ప్రధాన పార్టీలు బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇప్పటికే తమ అభ్యర్థులను ప్రకటించగా నాగర్‌కర్నూల్‌లో పార్లమెంట్‌లో మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను నేటికీ ప్రకటించలేదు. అయితే మహబూబ్‌నగర్ పార్లమెంట్‌కు సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా ఉండడంతోపాటు సొంత జిల్లా కావడంతో రెండు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసే దిశగా అడుగుల వేస్తున్నారు. అదే అయితే బీజేపీలో మోడీ మానియా కొనసాగుతుండడం పార్టీకి కలిసివస్తున్నట్లు చెప్పవచ్చు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కొంత అయోమయంలో ఉన్నట్లు తెలుస్తున్నది. వచ్చే నెల 18న అధికారికంగా పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుండగా మే 13న పోలింగ్ జరిగి జూన్ 4న ఫలితాలు ప్రకటించనున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందునా రూ.50వేల నగదుకు మించి సరైన ధ్రువ పత్రాలు లేకుండా వెంట తీసుకెళ్లరాదని అధికారులు సూచిస్తున్నారు.







**మహబూబ్‌నగర్ పార్లమెంట్..** 16,80వేల417 ఓటర్లున్న మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా కాంగ్రెస్ అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేశారు. షాద్‌నగర్ నుంచి వీర్లపల్లి శంకర్, జడ్చర్ల నుంచి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర నుంచి జి మధుసూదన్‌రెడ్డి, మక్తల్ నుంచి వాకిటి శ్రీహరి, నారాయణపేట నుంచి పర్ణికారెడ్డి, కొడంగల్ నుంచి మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌రెడ్డి బరిలో నిలిచారు. రాష్ట్రంలోనే తొలి అభ్యర్థిగా సీఎం రేవంత్‌రెడ్డి చల్లాను ప్రకటించడం, మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని 7అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడంతో వంశీకి కలిసివచ్చే అంశాలుగా చెప్పవచ్చు. అయితే సీఎం సొంత జిల్లా కావడం, అందులోనూ పార్లమెంట్ ఇన్‌చార్జిగా ఆయన ఉండడంతో గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు తెలుస్తున్నది. బీజేపీ అభ్యర్థిగా జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు అధిష్టానం టికెట్ కేటాయించింది. శాంతికుమార్, జితేందర్‌రెడ్డి టికెట్ ఆశించినా అరుణకే గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గుర్తించిన టికెట్ కేటాయించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. టికెట్ కేటాయించకపోవడంతో జితేందర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికే గులాబీ బాస్ మొగ్గు చూపారు. తాను గత పదేండ్లలో పార్లమెంట్‌లో తెలంగాణ, పాలమూరు సమస్యలపై పోరాడానని, తాను లోకల్ అని తనకు మద్దతు ఇవ్వాలంటూ ఇటీవల జరిగిన బీఆర్ఎస్ పార్లమెంట్ సమావేశంలో ఆయన మాట్లాడడం చర్చనీయాంశంగా మారింది.







**నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్..** 17లక్షల 34వేల 773 ఓటర్లున్న నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, వనపర్తి, జోగుళాంబ గద్వాల, అలంపూర్. ఇందులో రెండు అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు (అలంపూర్ -విజయుడు, గద్వాల -బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి) గెలుపొందగా మిగతా ఐదు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులే (వనపర్తి- మేఘారెడ్డి, అచ్చంపేట- చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి - కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ - రాజేశ్వర్‌రెడ్డి, కొల్లాపూర్- జూపల్లి కృష్ణారావు) విజయఢంకా మోగించారు. నాగర్‌కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ పోతుగంటి రాములు తనయుడు భరత్‌కు కేటాయించిన సంగతి తెలిసిందే. మొన్న జరిగిన మోడీ సభలో భరత్ తన తొలిప్రసంగంతో అందరిని ఆకట్టుకున్నారు. కల్వకుర్తి జెడ్పీటీసీగా ఉన్న భరత్‌కు రెండు సార్లు నాగర్‌కర్నూల్ జెడ్పీ చైర్మన్ అవకాశం వచ్చినా అప్పటి అధికార పార్టీ భరత్‌కు కేటాయించలేదని ఆరోపణలు ఉన్నాయి. అయితే పోతుగంటి రాములుకు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో -మిగతా2లో..

## పదో తరగతి పరీక్షలు ప్రారంభం..

**మొదటిరోజు 49 మంది గైర్హాజరు**

**మహబూబ్‌నగర్ జిల్లాలో 59 కేంద్రాల్లో**

**పరీక్ష రాసిన 12689 విద్యార్థులు**

**పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ రవినాయక్**



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 18 ప్రభాతవార్త :** మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ ఆదేశించారు. సోమవారం మహబూబ్‌నగర్ పట్టణంలో మోడల్ బేసిక్ హైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల మహాత్మాగాంధి రోడ్‌లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 59 పరీక్షా కేంద్రాల్లో 12738 విద్యార్థినీ, విద్యార్థులు కేటాయించగా సోమవారం 12689 విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారని (99.61) శాతం అని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు త్రాగునీరు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద (144) సెక్షన్ విధించడం జరిగిందని అన్నారు. పరీక్ష కేంద్రంలోకి ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి లోనికి పంపాలని, సెల్‌ఫోన్‌లను అనుమతించవద్దని ఆదేశించారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరైన భద్రత మధ్య ఎస్కార్టుతో తరలించాలని చీఫ్ సూపరింటెండెంట్, పోలీస్ సిబ్బంది, సంబంధిత సెంటర్ నిర్వాహకులను ఆయన ఆదేశించారు. ఈ పరీక్షా కేంద్రాల తనిఖీలలో ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్, సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్‌లు తదితరులు ఉన్నారు.

## ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలి : జిల్లా కలెక్టర్

**గద్వాల ప్రతినిధి మార్చి 18 ప్రభాతవార్త:** ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని, ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి బి.యం.సంతోష్ కోరారు. సోమవారం ఆయన తనఛాంబర్‌లో వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను వివరిస్తూ, పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ నెల 16న షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమా వళి అమలులోకి వచ్చిందని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు సువిదా పోర్టల్ ద్వారా అనుమతులు పొందవచ్చని తెలిపారు. పత్రికలలో ప్రకటనలో కోసం ఎం.సి.ఎం.సి. ద్వారా అనుమతులు పొందాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమణలపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు చేసిన 100 నిమిషాలలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ముసిని వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

## మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ సెంటర్‌ను ప్రారంభం...

**-నాగర్‌కర్నూల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 18 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లోని రూమ్ నెం.జీ+1లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ అధికారులతో కలిసి సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంసీఎంసీ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలు వంటి వాటిని సకాలంలో ఆమోదిస్తూ మంజూరు చేయాలని సూచించారు. వార్త పత్రికలు, ఈ పేపర్‌లు, టెలివిజన్ చానెల్స్, స్థానిక కేబుల్స్, నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, మూవి హౌస్‌లు, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే.సీతారామారావు, మీడియా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ఎన్నికల కోడ్ అమలులో అధికారుల నిర్లక్ష్యం..

**ఆత్మకూర్ మార్చి 18 ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం ఎన్నకల కోడ్ ప్రకటించినప్పటికి ప్రస్తుతం దేశవాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఆత్మకూరులో మాత్రం ఎన్నికల కోడ్ అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పట్టణంలోని ఇంధిరా గాంధీ కూడలిలో గల భారత జాతీయ కాంగ్రెస్ ప్రధాన గుర్తు హస్తం గుర్తు పై ఎలాంటి చర్యలు చేపట్టకండా కనీసం గుర్తు మూసివేసేందుకు అధికారులు ప్రయత్నించకపోవడం కూడా పలు విమర్శలకు దారితీస్తోంది పట్టణంలోని ప్రధాన వీధులలో ఉన్నటువంటి ఆయా పార్టీల జెండాలు ఎన్నికల గుర్తులు మున్సిపల్ అధికారులు మూసివేసినప్పటికి ప్రధాన కూడలిలో గల భారత జాతీయ కాంగ్రెస్ ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై కప్పి వేయకుండా అధికారులు ఆసత్వం ప్రదర్శించడం పట్ల పలువురు విద్యావేత్తలు విమర్శల వర్షం గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఎన్నికల కోడ్ అమలు చేసే విధంగా పటిష్ట చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



ఆత్మకూరులో ఎన్నికల కోడు అమలు విధానంలో అధికారుల నిర్లక్ష్యం

## ప్రతిపక్షాల కుట్ర..

**మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**నాకు తెలియకుండా పార్టీలో ఎలా చేరుతారు**

**నేటి నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తాం**

**మహబూబ్‌నగర్ స్థానం తప్పక గెలుస్తాం**

**మహబూబ్‌నగర్ పార్లమెంటరీ**

**బిజెపి అభ్యర్థి డికె అరుణ**



సమావేశంలో మాట్లాడుతున్న డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 18 ప్రభాతవార్త :** మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పార్టీలోకి చేరుతున్నారని చెప్పడం ప్రతిపక్షాల కుట్రే అని, ఒకవేళ పార్టీలో చేరితే తనను సంప్రదించకుండా తనకు తెలవకుండా అలా జరగదని డికె అరుణ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోన తన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రేపటి నుంచి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్లమెంట్ పార్టీ కార్యాలయం నుంచి బిజెపి ఎన్నికల ప్రచారం కొనసాగుతుందని ఆమె తెలిపారు. వరుసగా పార్టీ చేరికలు మొదలయ్యాయని మొన్న నాగర్‌కర్నూల్ జిల్లాలో మోడీ సభ భారీ ఎత్తున సక్సెస్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపి జితెందర్‌రెడ్డి పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకొని బిజెపిపై మాట్లాడిన తీరు ప్రజలు గుర్తించాలని ఆమె అన్నారు. చాలామంది మహబూబ్‌నగర్ ముఖ్య నాయకులు పార్టీ వీడటానికి జితెందర్‌రెడ్డే కారణమని ఆమె అన్నారు. గతంలో పార్టీ వీడను అని మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని అవిప్రజలు గుర్తించాలని ఆమె కోరారు. పత్రికా సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజరెడ్డి,పి. శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి, అంజయ్య, రాజేందర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## కేంద్ర జలవనరులశాఖపై అసహనం వ్యక్తం చేసిన మాజీ మంత్రి డీకే సమర సింహారెడ్డి



**గద్వాల ప్రతినిధి మార్చి 18 ప్రభాతవార్త:** కేంద్ర జలవనరుల శాఖ పై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన గద్వాల వార్త ప్రతినిధితో మాట్లాడారు. కృష్ణ నది నుండి తెలంగాణ దక్కాల్సిన వాట దక్కడం లేదని అన్నారు. 800 టీఎంసీలలో మనకు 64 శాతం వాటా రావాల్సి ఉండే తెలంగాణ వాళ్లు ఎక్కువ నీళ్లు వాడుకుంటున్నారని కేంద్ర జలవనరుల శాఖ చెప్పడం బాధాకరమని అన్నారు. 100 రోజుల్లో చెయ్యాల్సిన దానికంటే ఎక్కువనే సీఎం రేవంత్‌రెడ్డి చేశాడని తెలిపారు. చెప్పిన గ్యారంటీలన్నీ చేస్తున్నాడు. కృష్ణా వాటర్ ఇష్యూ కూడా తేల్చాలని కోరారు. 1990లో నేను రెవెన్యూ మినిస్టర్‌గా 29 మందిని సస్పెండ్ చేయ్యాల్సి వచ్చిందని గుర్తుచేశారు. కృష్ణా రివర్ పరివాహక ప్రాంతంలో ప్రాజెక్టులన్నీ పెండింగులో ఉన్నాయి. వాటిని త్వరగా పూర్తిచేయాలని కోరుతున్నామని అన్నారు.

## లయన్స్‌క్లబ్‌సేవలు విస్తరించాలి...



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 18 ప్రభాతవార్త:**లయన్స్‌క్లబ్ సేవలు విస్తృతపర్చాలని మాజీ గవర్నర్ రాధకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి హిమాలయ బంకెట్ హాల్‌లో నిర్వహించిన లయన్స్‌క్లబ్ పూర్వ అధ్యక్షుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాగర్‌కర్నూల్‌లో క్లబ్‌ప్రారంభమై నేటికి 34సంవత్సరాలు పూర్త య్యిందని, అప్పటి నుంచి ఈ రోజు వరకు కూడా అధ్యక్షులుగా పనిచేసిన వారు పట్టణంలో,పరిసర ప్రాంతాల్లో ఎన్నో సేవ కార్యక్రమాలు బస్ సెల్టర్లు, ఆరోగ్య శిబిరాలు, కంటి పరీక్షలు, పాఠశాలకు వాటర్ ట్యాంకులు, అన్నదాన కార్యక్రమాలు, లయన్స్‌క్లబ్ ద్వారా చేపట్టారని, ముఖ్యంగా ఈ ప్రాంతంలో అనేక మందికి రక్తదానాన్ని అలవాటు చేశారన్నారు. అనంతరం ప్రస్తుత అధ్యక్షులు రామకృష్ణరెడ్డి, కార్యదర్శి అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గతంలో క్లబ్ అధ్యక్షులుగా పనిచేసిన మాజీ గవర్నర్ రాధకృష్ణ దంపతులను, మాజీ అధ్యక్షులు రాజయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, వాస రాఘవేందర్, దొడ్ల ఈశ్వర్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, తెప్ప శ్రీను, ప్రేమ్‌కుమార్‌రెడ్డి దంపతులను, రాచూరి వెంకటరాజు, దొంతు శంకర్, హకీం విశ్వప్రసాద్, లక్ష్మినరసింహగౌడ్, కోదండరాములు, రామచంద్రారెడ్డిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, మహిళ సభ్యులు తదితరులు ఉన్నారు.

## పదోతరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించే మండల టాపర్లకు నగదు పారితోషికం

**శేషంపల్లి నర్సింహులు బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు**



**మల్దకల్ మార్చి 18 ప్రభాతవార్త:** మల్దకల్ మండలంలోని పదోతరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించే మండల స్థాయి టాపర్లకు నగదు పారితోషకాలను అందజేయనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శేషంపల్లి నర్సింహులు ప్రకటించారు. మండల స్థాయిలోని మొదటి టాపర్‌కు ప్రథమ పారితోషకం పదివేల రూపాయలు, ద్వితీయ స్థాయి టాపర్‌కు ఎనిమిది వేల రూపాయలు, మూడవ టాపర్‌కు ఆరువేల రూపాయలు ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పదవతరగతి పరీక్ష ఫలితాలు వెలువడిన వెంటనే మండలస్థాయిలో నగదు పారితోషకాన్ని అందజేస్తామని తెలిపారు. కాబట్టి మండలంలోని అన్ని గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు. పదవతరగతిలో మండల టాపర్‌లుగా నిలిచే విద్యార్థులకు నగదు ప్రోత్సాహకము ఉంటుందని టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు శేషంపల్లి నర్సింలు అన్నారు.

## మరణించిన కుటుంబానికి అండగా ఉంటా:ఎమ్మెల్యే



**వనపర్తి టౌన్,మార్చి 18,ప్రభాతవార్త :** వనపర్తి పట్టణంలో శ్రీనివాస్ పురం 8వ వార్డుకు చెందిన మండల కృష్ణయ్య సోమవారం రోజు మరణించడం జరిగింది వార్డు కౌన్సిలర్ విభూతి నారాయణ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు ఉమ్మల్ల రాములు కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్వారపోగు వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ మనుసూర్ ఆలీ అందరు కలిసి మరణించిన బండల కృష్ణయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.

## తీరు మారని రెవెన్యూ అధికారులు..

**జిల్లా రైతుసంఘం కార్యదర్శి అల్వాల్‌రెడ్డి**



**బాలానగర్,మార్చి 18 ప్రభాతవార్త :** మండలంలో కొంత మంది రెవెన్యూ అధికారుల పనితీరు ఏ మాత్రం మార దం లేదని జిల్లా రైతు సంఘం కార్యదర్శి అల్వాల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఈ మేరకు ఆయన విడుదల చేసిన పత్రిక ప్రకటనలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీలింగ్ యాక్ట్ చట్టాలను తీసుకొచ్చిందని, పెద్ద భూస్వాము ల నుంచి భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పం చి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చేదన్నారు. ఇప్పుడు రెవెన్యూ అధికారులు ఆన్‌లైన్ సిస్టం పేరుతో ఆ భూ ములు పేదలకు నిరాకరిస్తున్నారని,అవి తమఆధీనంలో లేవని చెప్పేస్తున్నారని,ఆ భూములు పేదల స్వాధీనంలో లేకుండా ప్రస్తుత రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీనిపై స్థానిక తహసిల్దార్‌ను ప్రశ్నిస్తే సీఎంకు చెప్పకోపోండి అని ఎగతాళి చేసి మాట్లాడుతున్నారని తెలిపారు. ఇదివరకే దీనిపై ధర్నా చేశామని, కలెక్టర్‌కు మెమోరాండం ఇచ్చినా పట్టించుకోవడం లేదని, తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వీటిపై చర్యలు తీసుకోవాలని అల్వాల్‌రెడ్డి కోరారు.

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్ష పరీక్షలు..

**616 విద్యార్థులకు గాను ఇద్దరు గైర్హాజరు.. పరీక్ష కేంద్రాలలోకి సెల్‌ఫోన్లతో వస్తే చర్యలు**

**ఇటిక్యాల,మార్చి 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇటిక్యాల, కోదండపురం, కొండేరు, ఎర్రవల్లి పదవ బెటాలియన్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో సోమవారం మొదటిరోజు పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 గం.ల నుండి 12.30 గం.ల వరకు పరీక్షలు కొనసాగాయి. మొదటిరోజు పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. మొదటిరోజు పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. ఇందులో భాగంగా ఇటిక్యాల పరీక్ష కేంద్రంలో 199 మంది విద్యార్థులకు గాను ఒక్క విద్యార్థి గైర్హాజరు కాగా కేంద్రంలో 122 మంది విద్యార్థులకు గాను ఒక్క విద్యార్థి గైర్హాజరైనట్లు పరీక్ష ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి రాజు తెలిపారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాలలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ సెల్‌ఫోన్‌లు తీసుకు వెళ్లరాదని ఎవరైనా ప్రత్యేక కేంద్రంలో సెల్‌ఫోన్లు వాడినట్లు రుజువైతే కఠిన చర్యలు ఉంటాయని ఫ్లయింగ్ స్క్వాడ్ రాజు హెచ్చరించారు. అలాగే ఇటిక్యాల మండల కేంద్రంలోని సోమవారం జరిగిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తహసిల్దార్ నరెందర్, ఆర్ఐ భీంసేన్‌రావు, కోదండపురం పరీక్ష కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ రాజు పరిశీలించారు.

## పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు పంపిణీ ...

**అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ బృందం**



**వనపర్తి టౌన్ మార్చి 18 ప్రభాతవార్త :** సోమవారం నాడు 28 వార్డులో ఉన్న పరీక్షా కేంద్రానికి చేరుకున్న ఐక్యవేదిక సభ్యులు అక్కడ ఉన్న విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు బహుమతిగా ఇస్తూ అందరూ మంచిగా పరీక్షా రాసి మీ మి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు ధైర్యం చెబుతూ మీరు చదివినంత వ్రాయండి ఎక్కువ టెన్షన్ పడకండి. దానివలన మరచిపోతారని అలాగే ఉత్తీర్ణత అనేది ఒక భాగమని దాంట్లో ఫెయిల్ అయిన పాసైన మన చదువు బట్టి ఉంటుందని,దానికోసం ఆలోచించుట మాని ముందున్న ఆశయాలను చూసుకోవాలని పదవ తరగతి తర్వాత ఇంటర్ అనేది ఈ భవిష్యత్తుకు సూచిక లాంటిదని ఆలోచించి నిర్ణయం తీసుకుని పై చదువులకు వెళ్లాలని ఈ సందర్భంగా సతీష్ యాదవ్ తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులు విద్యార్థులకు ఫిల్టర్ వాటర్ అందుబాటులో ఉంచాలని,వారికి తగిన సౌకర్యాలు కల్పించాలని వేదిక డిమాండ్ చేస్తుంది.

# ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా నైతికంగా జరిగే విధంగా తమ వంతు కృషి చేయాలి..

**కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అవగాహన సమావేశం నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్**




వివిధ రాజకీయ పార్టీ నాయకుల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి టౌన్ మార్చి 18 ప్రభాతవాతర్త:** వనపర్తి జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా ఎన్నికలు నైతికంగా జరిగే విధంగా తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ రాజకీయ పార్టీలను సూచించారు. మార్చి 16వ తేదిన కేంద్ర ఎన్నికల కమిషన్ ద్వారా పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో సోమవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్సు హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీల ఎన్నికల్లో చేయాల్సినవి, చేయకూడనివి ఏమిటి అనేదానిపై ప్రతినిధులకు అవగాహన కల్పించారు. కొత్తగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టరాదని, ప్రచార కాన్వాయ్‌లో 10 కార్లకంటే ఎక్కువ పెట్టడానికి వీలు లేదన్నారు. ప్రచారానికి సంబంధించి అన్ని అనుమతులు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, మీడియాలో ప్రచారానికి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరి కమిటీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. స్టార్ క్యాంపెనర్లు వచ్చినప్పుడు నిబంధనలు ఏవిధంగా ఉంటాయో వివరించారు. ప్రచారానికి సంబంధించి వాడే వాహనాలు,టోపీలు,బ్యానర్లు,కరపత్రాలు, ఫ్లెక్సీలు, భోజనాలు ప్రతి దానికి రెట్‌చార్ట్ ప్రకారం ఖర్చులు లెక్కించి పార్టీ, అభ్యర్థి ఎన్నికల ఖర్చులో జమ చేయడం జరుగుతుందని అన్నారు. పార్లమెంటు అభ్యర్థి గరిష్టంగా 95 లక్షల వరకు ప్రచారానికి ఖర్చు చేసుకోవచ్చని తెలియజేశారు. లిక్కర్, డబ్బు పంపిణీ, ప్రలోభాలు వంటివి ఏ స్థాయిలో జరిగిన డేగ కండ్లతో పసుగట్టడానికి మా బృందాలు సిద్ధంగా ఉన్నాయి. కాబట్టి అలాంటి పనులు చేయవద్దని తెలియజేశారు. కలెక్టర్‌రేట్‌లో సమీకృత కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసి ఎన్నికల ప్రచారం, నిర్వహణపై నిఘా పెట్టడం జరిగిందన్నారు. ఏప్రిల్ 1 నాటికి 18 సంవత్సరాలు వయస్సు పూర్తి అయ్యే యువత ఓటరు జాబితాలో ఓటరు నమోదు చేసుకోవడానికి 29 ఏప్రిల్, 2024 వరకు అవకాశం ఉందని తెలిపారు. వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 296, 11 ఆగ్జిలరి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వనపర్తి జిల్లా మొత్తంలో 563 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ఫిర్యాదు చేయడానికి సివిజిల్ యాప్ అందుబాటులో ఉందని, ప్రజలు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఓటర్లు అందరికి ఓటరు స్లిప్‌లు ఇవ్వడం జరుగుతుందని వారికి ఒకరు సంబంధించిన సమాచారం తెలుసుకోవాలనుకుంటే ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. అదే విధంగా దివ్యాంగులు, వయో వృద్ధులు పోలింగు కేంద్రంలో వారికి ఏమైనా సేవలు కావాలనుకుంటే ముందుగానే సక్షం యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా నైతికంగా జరిగే విధంగా తమ వంతు కృషి చేయాలని రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేశ్, ఆర్డీవో పద్మావతి, వివిధ పార్టీల నుండి ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నుండి జమిల్, బిజెపి నుండి డి.ప్రవీణ్, బి.కుమారస్వామి, కాంగ్రెస్ నుండి వేణాచారి, సిపియం నుండి యం.పరమేశ్వరా చారి, టిడిపి నుండి కె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులకు కార్పొరేషన్ అభినందనీయం..

**-సీఎం రేవంత్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఫ్లెక్సీలకు పాలాభిషేకం**

**-మున్నూరు కాపు నాగర్‌కర్నూల్ తాలూకా అధ్యక్షులు తీగల సుభాష్**



సీఎం రేవంత్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 18 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కులస్తుల కోసం ప్రత్యేకంగా మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్నూరు కాపు సంఘం తాలూకా అధ్యక్షులు తీగల సుభాష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కులస్థుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల సోమవారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్‌హాల్‌లో సీఎం రేవంత్‌రెడి , ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా తీగల సుభాష్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా మున్నూరు కాపు కార్పొరేషన్ కోసం ప్రభుత్వాలను విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని, అధికారంలోకి వచ్చిన మూడు నెలల లోపే కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మున్నూరు కాపు కులస్థులలో వెనుకబడిన వర్గాలకు ఈ కార్పొరేషన్ ఎంతో మేలు చేకూరుస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డిలకు నియోజకవర్గ మున్నురు కాపు తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు పాలమూరు సతీష్, జగదీష్, ప్రవీణ్, పాప, తీగల సురేంద్ర, పద్మమ్మ, వెంకటయ్య, నిరంజన్ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## బీడీ కార్మికుల వేతనాల పెంపుకై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి..



బీడీ కార్మికుల ప్రచారంలో కార్మిక సంఘం నాయకులు

**అమరచింత,మార్చి 18,ప్రభాతవార్త :** బీడీ కార్మికుల వేతనాల పెంపు కోసం కార్మికుల పక్షాన కార్మిక సంఘాల ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని తెలంగాణ బీడీ అండ్ సిగర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు,బుచ్చన్న,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్,రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని ఈనెల 19న చిన్న చింతకుంట మండలంలో జరిగే బీడీ కార్మికుల డిమాండ్ నోటీసు పాల్గొనాలని బీడీ కార్మికుల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఉమ్మడి పాలమూరు జిల్లాలో వేలాది మంది బీడీ కార్మికులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నాంని పెరుగుతున్న ధరల కలుగునంగా బీడీ కార్మికులకు కనీస వేతన కూలి పెంపు కోసం బీడీ యజమానులు కృషి చేయాలని వారు కోరారు. బీడీ కార్మికుల కూలి రేట్లు పెంపు గడువు రెండేళ్లు పూర్తయిందని బీడీ యజమానులు తక్షణమే స్పందించి బీడీ ఫ్యాక్టరీ యజమానులు తక్షణమే చర్చలు జరిపి కార్మికుల కు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. బీడీ కార్మికులకు పిఎఫ్,గ్రాడ్యువిటీ,బీడీ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని బీడీ కార్మికుల గుర్తింపు కార్డులో ఉన్న జీవన భృతి ఇవ్వడం లేదని వారన్నారు. బీడీ కార్మికుల కూలి పెంపు కోసం 19న చిన్న చింతకుంటకు భారీగా తరలిరావాలని వారు కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్,విజయ్,ప్రకాశం,నిశాంత్,వెంకటన్న,అనంతమ్మ,మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కొరత గత పాలకులేదే బాధ్యత..



అమరచింత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

**అమరచింత,మార్చి 18,ప్రభాతవార్త :** రైతులకు సాగునీరు కొరత గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ప్రాజెక్టులలో నీటి కొరత ఏర్పడిందని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు,వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన చేసిన ప్రాజెక్టులు,రిజర్వాయర్లు నిర్మించకపోవడం వల్ల రైతులకు సాగునీరు కష్టాలు ఏర్పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పాలమూరులో ఉన్న ప్రాజెక్టులను పూర్తిగా విస్మరించి ఇప్పుడు బిఆర్ఎస్ నాయకులు సాగునీరు పై మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. జూరాల ప్రాజెక్టు జలాశయంలో పూడిక తీయకపోవడం వల్ల 17టీఎంసీలు ఉన్న ప్రాజెక్టు నీటి నిల్వ ఇప్పుడు 9 టీఎంసీలు నీళ్లు నిల్వ ఉండడం వల్ల జూరాల ప్రాజెక్టు కింద ఉన్న బోరుబావులు ఇంకిపోతున్నాయని తాగడానికి నీటి ఇబ్బందులు ఏర్పడతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జూరాల ప్రాజెక్టు నుంచి కొడంగల్,నారాయణ పేట ప్రాంతాలకు ఎత్తిపోతల పథకం ప్రారంభించ ఎడం వల్ల రైతుల కష్టాలు తీరుతాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన తో పాటు రైతు సంక్షేమ ప్రభుత్వమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అమరచింత పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు,శ్యామ్ పాల్గొన్నారు.

## ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఓటర్లకు అవసరమైన కనీస మౌళిక సదుపాయాలు ఉండాలి : అదనపు కలెక్టర్



పోలింగ్ కేంద్రాలను సందర్శించినా అదనపు కలెక్టర్ యం.నగేష్

**వనపర్తి టౌన్ మార్చి 18 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సోమవారం ఉదయం వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలంలోని 262,263,264,267 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌళిక వసతులను పరిశీలించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో విద్యుత్ సౌకర్యం,త్రాగు నీరు,మరుగుదోడ్లు,పరిశుభ్రత తో పాటు పోలింగ్ రోజున నీడ కొరకు షామియానా వేయించే విధంగా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగులకు ర్యాంప్ బాగుండాలని,పోలింగ్ రోజున అవసరం మేరకు చక్రాల కుర్చీలు, వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో జరుగుచున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. తహశీల్దార్ యాదగిరి,ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.



పోలింగ్ కేంద్రాలను సందర్శించినా అదనపు కలెక్టర్ యం.నగేష్

## యుపిహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా వైద్యారోగ్య ఆఖ అధికారి..



యుపిహెచ్‌సిని తనిఖీ చేస్తున్న ఆరోగ్య వైద్యశాఖాధికారి

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 18 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్‌లో గల యుపిహెచ్‌సిను సోమవారం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. సౌభాగ్యలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి వైద్య సిబ్బంది అక్కడున్న రోగులకుఅందిస్తున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆకేంద్రంలోని ఫిజియోథెరపీ సెంటర్‌ను, పరికరాలను ఆమె పరిశీలించి అక్కడ ఉన్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే ఆ కేంద్రానికి సంబంధించిన రికార్డులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. యుపిహెచ్‌సిలో పనిచేసే వైద్యులు, సిబ్బంది అందరూ సమయపాలన పాటిం చాలని ఆదేశించారు. గతంలో కంటే ఇప్పుడు యుపిహెచ్‌సి లో బయటి రోగులు (ఓపి) ఔట్ పేషంట్స్ పెరిగారని, ఇక్కడికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యులు సేవలు అందిస్తున్న ఈ కేంద్ర వైద్యాధికారి డా.నరసింహారావు సగరి, డా. వందన, ఫిజియోథెరపిస్టును వైద్య సిబ్బంది అభినందించి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సంఘాల బీఆర్ఎస్ నాయకులు

**కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన జడ్పీచైర్మన్ సరిత తిరుపతయ్య**




**గద్వాల ప్రతినిధి మార్చి 18 ప్రతినిధి:** గద్వాల మండలం సంగాల గ్రామం బిఆర్ఎస్ నాయకులు సోమవారం జడ్పీచైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి సరిత తిరుపతయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి వారిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. హన్మంతు రెడ్డి, వెంకటేశ్వ ర్ రెడ్డి, రాజశేఖర్, నర్సింహ్మా, మద్దిలేటి తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

## ఆత్మకూరులో పది పరీక్షలు ప్రశాంతం..

**ఆత్మకూర్ మార్చి 18 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో సోమవారం నుంచి ప్రారంభమైన పది పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి పది పరీక్షలలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకుండా నిర్వహించాలంటూ జిల్లా ఉన్నత విద్యాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో ఆత్మకూరులోని మూడు పరీక్షా సెంటర్లలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఆత్మకూరు మండల విద్యాధికారి భాస్కర్ సింగ్ విలేకరులకు తెలిపారు. మూడు పరీక్షా కేంద్రాల్లో కలిపి 595 మంది విద్యార్థినీ విద్యార్థులకు గాను ఒక్కరు మాత్రమే పరీక్షకు గైర్హాజరైనట్లుగా ఎంఈఓ వెల్లడించారు ఇదిలా ఉండగా పది పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను ఆత్మకూర్ సిఐ మహేష్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై నరేష్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కురుమన్న ప్రథమ వర్ధంతి



**అమరచింత మార్చి 18 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి డైరెక్టర్ సింగంపేట కురుమన్న ప్రథమ వర్ధంతి సభ సోమవారం అమరచింత మండల పరిధిలోని సింగం పేట గ్రామంలోని వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసి వనపర్తి జిల్లా కార్యదర్శి,అయూబ్ ఖాన్ హాజరై ఘన నివాళి అర్పించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదలకు అందివ్వడంలో ముందున్న వ్యక్తి కురుమన్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అమరచింత పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్,శ్యామ్ కాంగ్రెస్ నాయకులు విష్ణు,హనుమంతు నాయక్,వంశి,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్ అక్కమ్మ..

**కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**పెబ్బేరు,మార్చి18,ప్రభాతవార్త:**పెబ్బేరుమున్సిపాలిటీలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన 2వవార్డు కౌన్సిలర్ మంద అక్కమ్మ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అక్కమ్మకు కాంగ్రెస్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రతి ఒక్కరిని గుర్తించి సముచిత గౌరవాన్ని అందిస్తున్నారని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకార్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్,నాయకులు రంజిత్‌కుమార్,భానుప్రకాష్ రెడ్డి,గంధం రాజశేఖర్,దయాకర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,సునీల్ కుమార్,వినయ్ కుమార్,యాపర్ల,రాంరెడ్డి,బుజ్జమ్మ, సతీష్,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇక సమరమే..!

మొదటిపేజీ తరువాయి భాగం..

పేరుప్రతిష్టలు ఉన్నాయి. తండ్రి బాటలో నడిచిన తనయుడు కావడంతో భరత్‌కు కూడా అందరికి సుపరిచతుడు. నాగర్‌కర్నూల్ మోడీ సభ కూడా భరత్‌కు మంచి మైలేజ్ తెచ్చిపెట్టిందని చెప్పవచ్చు. బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తులో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు టికెట్ కేటాయించగా తాను నిన్ననే బీఎస్పీకి రాజీనామా చేసి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌తో చేరారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ నేటికీ ఎంపీఅభ్యర్థిని ప్రకటించలేదు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవితోపాటు ఏఐసీసీకార్యదర్శి సంపత్‌కుమార్‌కూడా టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తున్నది. అయితే తనకు పార్లమెంట్ టికెట్ కావాలంటూ తనకు కేటాయించి ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ అధికార ప్రతినిధి పోస్టును కూడా వద్దనుకున్నారు మల్లురవి. ఈక్రమంలో టికెట్ ఎవరికీ కేటాయిస్తారో వేచి చూడాల్సిందే.

## 10 జిపిఎ సాధించిన వారికి 10 తులాల వెండి మెడల్


బికెఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ గవినోళ్ల బాలకృష్ణారెడ్డి

**మక్తల్,మార్చి18 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠ శాలలో చదువుతున్న విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 10 జిపిఎ సాధించిన ప్రతి విద్యార్థికి 10 తులాల వెండి మెడల్‌ను బహూకరించను న్నట్లు బికెఆర్ ఫౌండేషన్ ఛైర్మన్‌గవినోళ్ల బాలకృష్ణారెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులను ప్రోత్స హించే లక్ష్యంగా బికెఆర్ ఫౌండేషన్ ద్వారా పదవ తరగతిలో 10జిపిఎ ఎంత మంది సాధిస్తే అంత మంది విద్యార్థులకు ప్రతి ఒక్కరికి పదితులాల వెండిని అందించ నున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఉన్నత చదువుల కోసం నిరుపేద విద్యా ర్థులకు తమ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం కూడా అందజేయబడు తుందని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఏమాత్రంఆందోళన చెందకుండా సమయాన్ని వృధా చేయకుండా ప్రశాంతంగా పది పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి ఆకాంక్షించారు. కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10 జిపిఎ సాధించిన విద్యార్థులకు మాత్రమే వెండి మెడల్స్‌ను అందించను న్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్‌లో చేరడాన్ని స్వాగతిస్తున్నాం..

**నాగర్‌కర్నూల్ ఎంపి టికెట్ ఇస్తే ఆర్ఎస్‌పి గెలిపించుకుంటాం: బత్తిని మద్దిలేటి**


ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు బత్తిని మద్దిలేటి

**శ్రీరంగపురం , మార్చి18,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుతం జరుగు తున్న రాజకీయ పరిణాల దృష్ట్యా డాక్టర్.ఆర్ ఎస్ ప్రవీన్ కుమార్ బిఎస్‌పికి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నట్లు ఉస్మానియా యూని వర్సిటి బిఆర్ఎస్ విద్యార్థి నాయకుడు మండల పరిధిలోని నాగరాల గ్రామానికి చెందిన బత్తిని మద్దిలేటి ఒక ప్రకటనద్వారా తెలిజేశాడు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ఇచ్చిన టువంటి అవకాశంతో తాను నిజాయితీగా 10 సంవత్సరాల పాటు గురుకులాల సెక్రటరీగా దాదాపుగా పది లక్షల మంది పేద పిల్లలకు సేవ చేసి ఉన్నతంగా తీర్చిదిద్ది, తెలంగాణ గురుకులల వైపు దేశం మొత్తం చూసేలా పని చేశాడని,తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడి రాష్ట్రాన్ని సాధించిన కేసిఆర్‌తో కలసి రాష్ట్ర పున: నిర్మాణంలో తాను భాగస్వామియై పని చేసేందుకు బిఆర్ఎస్ లో చేరడం శుభపరిణామని తెలిపారు. తాను కళలు గన్న సమాజం బిఆర్ఎస్ తో సాధ్య మని,జరగబోయే ఎంపి ఎలక్షన్‌లలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సీటును ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇస్తే కచ్చితంగా గెలిపించుకుంటామని, బడుగు, బలహీన,పేద వర్గాలు ఆర్ఎస్‌పి వెంబడే ఉంటారని ఆయన గురుకులాల సెక్రటరిగా పేదపిల్లలకు చేసిన సేవలే ఆయన్ను గెలిపిస్తాయని కొనియాడారు.

## ఎంపిఓపై దాడికి నిరసన


ఎంపిడిఓ కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట,మార్చి18 ప్రభాతవార్త:** కొండేరు మండల ఎంపిఓపై చెప్పుతో దాడి చేయడాన్ని నిరసిస్తూ సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపిఓతో పాటు పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపిఓ అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు పని చేస్తున్న ప్రభుత్వ అధికారులపై అకారణంగా దాడి చేయడం సరైనది కాదని ఎంపిఓపై దాడిని ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘ జిల్లా అధ్యక్షులుశివప్రసాద్, ఆయాగ్రామాలపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కొత్తకోట మున్సిపాలిటీ మైనార్టీ సెల్ కమిటీ ఎన్నిక



**కొత్తకోట మార్చి 18 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణ మైనార్టీ సెల్ కమిటీని సోమవారం మండల పార్టీ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్తకోట కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మేస్త్రి శ్రీను,కొత్తకోట మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యులు ఎంఎ లతీఫ్,యండి ముజీబ్,ఎంఎ గఫార్, ఇమ్రాన్ ఖాన్ సమక్షంలో కొత్తకోట మైనార్టీ సెల్ ప్రెసిసడెంట్‌గా యండి ఎజాబ్ అలిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వైస్ ప్రెసిడెంట్ మహబూబ్ అలీ, జనరల్ సెక్రటరీగా యండి ఖైసార్,జాయింట్ సెక్రటరీ అబ్దుల్ ఖయ్యాం, మహమ్మద్ నయీం,ట్రెజరర్ యండి అంజద్,పబ్లిక్ సెక్రటరీ మహమ్మద్ నజీమ్‌లను ఎన్నుకున్నారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మహమ్మద్ యూసుఫ్, యంమగ్బుల్,ఎండి చనుమియా,ఎండి అరిఫ్,కురేషి,మహమూద్ మియా, మహమ్మద్ ఖదీర్,మహమ్మ ఇషా,ఎండి పాషా,ఎండి షలి,ఎంఎ వహీద్, ఖలీల్ ఖాన్,అబ్దుల్ వాజిద్‌లను ఎన్నుకున్నారు.అదేవిధంగా యండి ఎజాద్ అలిమన దేవరకద్ర ఎమ్మెల్యే జిమధుసూదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తకోట టౌన్ ప్రెసిడెంట్ మేస్త్రి శ్రీను,అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులుకు సహకరించిన కమిటీ సభ్యులందరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కొత్తకోట టౌన్ జర్నల్ సెక్రటరీ అజహర్ అలి,ఎన్ఎస్‌యుఐ కొత్తకోట టౌన్ జాయింట్ సెక్రటరీ మహమ్మద్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## నిరసన తెలియజేసిన ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులు

**మాగనూరు,మార్చి 18 ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలం ఎంపిఓపై జరిగిన దాడికి నిరసనగా మాగనూరు మండల ప్రజా పరిషత్‌లో ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వంలో అన్నిశాఖల కంటే అత్యధికంగా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ఎప్పటి కప్పుడు ప్రజల ముంగిట్లో తీసుకువెళ్లి గ్రామాలను అభివృద్ధి దిశలో నడిపిస్తున్న శాఖ పంచాయతీరాజ్ శాఖ,పంచాయతీ రాజ్ శాఖలో అతి ముఖ్యమైన మండల పంచాయతీ అధికారిపై మండల పరిషత్ అధ్యక్షులు దాడిచేసి కొట్టడం అమానుషం.పంచాయతీరాజ్ శాఖలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల ఉద్యోగులు అందరూ కలిసికట్టుగాగ్రామాల, మండలాలుఅదే విధంగా రాష్ట్ర అభివృద్ధికి తనవంతు బాధ్యతలను చేపడుతున్నారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని దాడిచేసిన ఎంపిపిపై కఠిన చర్యలు తీసుకోవాలనిభవిష్యత్తులో ఇలాంటిసంఘటనలు జరిగినట్లయితే మా కార్యాచరణను తెలియజేయాల్సి ఉంటుందని తెలుపుతూ నిరసన వ్యక్తం చేశారు.


నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న దృశ్యం

# సోషల్ మీడియాపై దృష్టి సారించాలి

◆ ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు: కలెక్టర్ రవినాయక్

◆ మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 18 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరే)ట్‌లోని రూమ్ నం. 120లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటి (ఎంసిఎంసి)ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి. రవినాయక్, అదనపు ఎస్పీ రాములుతో కలిసి సోమవారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించినసమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసిఎంసి) ఏర్పాటు ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, పత్రికల్లో ప్రచురించిన రాజకీయ ప్రకటనలు అభ్యర్థి ఎన్నికల వ్యయంలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. శాటిలైట్ ఛానల్‌లు,కేబుల్ నెట్‌వర్క్‌లు,సోషల్ మీడియా, ఈ పేపర్‌లో ప్రకటనలు, బల్క్ ఎస్ఎంఎస్, వాయిస్ మెసేజ్‌లు, ఇతర ఆడియో, విడియో విజువల్ మీడియాలతో సహా రాజకీయ ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృషిసారించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఎన్నికలు పారదర్శకంగా, నిస్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో డిఆర్ఓ కెవివి రవికుమార్, జిల్లా పౌరసంబంధాల అధికారి పి.శ్రీనివాస్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా తదితరులు పాల్గొన్నారు.


వీడియో సెంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ రవినాయక్

# రైతాంగానికి సాగునీరు విడుదల

**మక్తల్,మార్చి 18 ప్రభాతవార్త :** రైతులకు ఊరట సంగంబండ నుంచి నీళ్లు విడుదల నీటి పారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి ఒప్పించిన చల్లా వంశీచంద్‌రెడ్డి.సాగునీరు లేకపంటలు ఎండుతాయనే ఆందోళనలో ఉన్న మక్తల్ రైతులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ రైతుల విజ్ఞప్తి మేరకు నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి సంగంబండ రిజర్వాయరు నుంచినీటి విడుదలకు ఒప్పించిన కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ లోక్‌సభ అభ్యర్థిచల్లావంశీచంద్‌రెడ్డి, రైతులను ఆదుకోవడానికి తక్షణమే నీటి విడుదలకు ఆదేశాలిచ్చిన మంత్రి. నేడు రాత్రే0.2 టిఎంసినీళ్లు సంగంబండ రిజర్వాయర్ నుంచి మాగనూరు వాగులోకి విడుదల, మక్తల్, మాగనూరు మండలాలలో వేలఎకరాల పంటలను ఎండిపోకుండా కాపాడిన వైనం. చల్లా వంశీ చంద్‌రెడ్డికి సంగంబండనేరెడుగాం, గుర్లపల్లి, మాగనూరు, ఓబులాపురం, వర్కూరు,వడ్వాట్, అమ్మపల్లి, పెగడబండ, అడవి సత్యారం, చిట్యాల పంచదేవపాడు, పసుపుల, మందిపల్లి, గద్రందొడ్డి గ్రామాల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.


మంత్రి ఉత్తమ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న వంశీచంద్‌రెడ్డి

# ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిని గెలిపించుకుందాం!

**వెల్దండ, మార్చి18 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కా ంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించు కుందామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సద`స్సును ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి, జెడ్పీవైస్ ఛైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి జీవన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని, కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల అభివృద్ధికై అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీని గెలిపించుకుంటే గ్రామాలాభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయడానికి వీలుంటుందన్నారు. అధికార పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే అభివృద్ధిలో భాగస్వాములవుతారన్నారు. నియోజకవర్గంలో 107మంది ఓటర్లకు గాను63 మంది సమావేశంలో పాల్గొనగా మరికొందరు పార్టీ నాయకులకు అందుబాటులోఉన్నారని, 80శాతం పైబడి ఓటింగ్‌ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నట్లు ఎమ్మెల్యే వివరించారు. అనంతరం ఎమ్మెల్యేలను,అభ్యర్థి మన్నెజీవన్‌రెడ్డిలను పలువురు నాయకులు శాలువాలతో సన్మానించారు.సమావేశంలో పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి,పీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్,సంజీవ్‌కుమార్‌యాదవ్, కేవీఎన్‌రెడ్డి, సూదిని రాంరెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్‌తో పాటు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు ఉన్నారు.


ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

# విద్యార్థుల పోరాట ఫలితమే ఇంజనీరింగ్, లా కళాశాల

◆ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, విసి లక్ష్మికాంత్ రాథోడ్‌కు కృతజ్ఞతలు ◆పియు జెఎసి ఛైర్మన్ బి.రాము

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి18 ప్రభాతవార్త:** విద్యార్థుల పోరాట ఫలితంగానే పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్‌తో పాటు లా కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపాదనలు కోరిందని విద్యార్థి నాయకులు అన్నారు. పాలమూరు యూనివర్సిటీలో సోమవారం విద్యార్థి సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పియు జెఎసి ఛైర్మన్ బత్తిని రాము మాట్లాడుతూ విద్యార్థుల పోరాట ఫలితంగా నేడు పాలమూరు విశ్వ విద్యాలయంలో ఇంజనీరింగ్, లా కళాశాలల ఏర్పాటు కోసం ప్రభుత్వం ప్రతిపాదనలు కోరిందని యూనివర్సిటీ అధికారులు వీలైనంత త్వరగా ప్రతి పాదనలు పంపించాలని అదేవిధంగా అన్ని కోర్సులను రెగ్యులర్ పరిధిలోకితీసుకుని రెగ్యుల్ అధ్యాపకుల, అధ్యాపకేతర పోస్టుల కోసం కృషి చేయాలని ఆయనఅన్నారు.అదేవిధంగా ఈ కళాశాలల ఏర్పాటు కోసం కృషిచేసిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి, వైస్ ఛాన్స్‌లర్ లక్ష్మికాంత్ రాథోడ్‌కు, వైస్ ఛాన్స్‌లర్‌లు లక్ష్మికాంత్ రాథోడ్‌కు అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం విద్యార్థులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని త్వరలోనే విజయోత్సవ సభ నిర్వహిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పియు అధ్యక్షుడు మహేష్, ఎంఎస్ఎఫ్ అధ్య క్షుడు గణేష్ మాదిగ, పిడిఎస్‌యు అధ్యక్షుడు జగదీష్ సంఘాల నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బత్తిని రాము

# బాలల హక్కులు,చట్టాలపై అవగాహన

**బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి రాంబాబు**

**పాన్‌గల్,మార్చి 18,ప్రభాతవార్త:** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎవరైనాబాల్య వివాహం చేసినప్రోత్సహించిన చట్టపరంగా శిక్షించబడతారని మహిళా శిశుసంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి రాంబాబు అన్నారు.సోమవారం మండల పరిధిలోని,దావాజీపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు బాలల హక్కులు మరియు రక్షణ చట్టాలు అంశాల పైన అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాల చెయ్యడం వల్ల ఎదురయ్యే పరిణామాలు గర్భస్రావం అబార్షన్ల ప్రమాదం, ఆర్థిక భద్రత సరైన విద్య లేకపోవడం,జన్యుపరంగ అసాధారణ పిల్లల జననాలను నిరోధించడానికి గల అంశం పైన అధిక ప్రమాదకర గర్భాల నివరించుట గురించి పోషకాహారం,ఆరోగ్యం,వ్యక్తిగత పరిశుభ్రత ,లవ్ ఎలోపెమెంట్ కేసు,విద్య యొక్క ప్రాముఖ్యత,వేసవి కాలంలో పిల్లల సంరక్షణ గురించి వివ రించారు.అదేవిధంగా ఆన్ లైన్ సైబర్ నెరలపైన, ఆన్ లైన్ భద్రత పిల్లల భద్రత,మాధకద్రవ్యాల వినియోగాలు,మంచి స్పర్శ మరియు చేడు స్పర్శ అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన టోల్ ఫ్రీ నెంబర్లు 1098,112,181,100 నెంబర్లపైన అవగాహన కల్పించడం కల్పించారు.చివరగా అవగాహన కల్పించారు.ఉపాధి హామీ కూలీల అందరి దగ్గర పిల్లల రక్షణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి ఎం.నరేందర్ చైల్డ్ లైన్ కౌన్సిలర్‌రాజేష్‌కుమార్ గ్రామ ఫిల్డ్‌అసిస్టెంట్ ఎస్.గోపాల్‌గౌడ్, మహిళ సంఘల సభ్యులు,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**

**వనపర్తి టౌన్,మార్చి 18,ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో సోమవారం మధ్యాహ్నం వెబ్ ఎక్స్ మీటింగ్ ద్వారా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉద్యోగుల పాత్ర పై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి గుర్తించి వివరిస్తూ ఇంజనీరింగ్ విభాగం ద్వారా చేపట్టే ఏ పనులైన కొత్తగా ప్రారంభించడానికి వీలు లేదని,ఇప్పటి వరకు మంజూరు అయిన పనుల జాబితా మంజూరు అయినస్థాయి వివరాలతో కూడిన నివేదిక ఇవ్వాల్సిం దిగా ఆదేశించారు.ప్రభుత్వ వాహనాలు లేదా ప్రభుత్వంద్వారా వాహనాలకు డీజిల్, పెట్రోల్ ఇతర సౌకర్యాలు కల్పిస్తున్న వాహనాలు ఏవి కూడా ప్రజాప్రతినిధులు ఉపయోగించడానికి వీలు లేదని,ఏదైనా శాఖకు సంబం ధించిన వాహనం ప్రజా ప్రతినిధి వాడుతున్నట్లు తమ దృష్టికి వస్తే శాఖాధికారిపై చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ప్రజాప్రతి నిధులుప్రభుత్వ బంగళాలు,అతిథి గృహాన్ని వాడుకున్నట్లు తెలిస్తే చర్యలు తప్పవని తెలిపారు.అధికారులు, కిందిస్థాయిసిబ్బంది ఏదేని పార్టీ కార్యక్రమాలు, ర్యాలీలో పాల్గొన్నట్లు లేదా ప్రజా ప్రతినిధితో జిల్లాలో గానీ ఇతర ప్రాంతంలో గాని కలిసినట్లు తెలిస్తే ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కింద పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏ రకమైన ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వడానికి వీలు లేదని చెప్పారు.అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, దివ్యాంగులకు,వయో వృద్ధులకు అవసరమయ్యే కనీస మౌళిక వసతులు కల్పించాలని ఒకసారి క్షేత్రస్థాయిలో పర్యటించి లోటుపాట్లను పరిశీలించి తగు చర్యలు తీసుకో వాలని తహశీల్దార్లు,ఎంపీడీవోలను సూచించారు.ప్రజాస్వామ్యాన్ని కాపా దేందుకు ప్రజలు ఎన్నికల కమిషన్ పై పెట్టుకున్న విశ్వాసాన్ని కాపాడే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయాలని లేని పక్షంలో కఠిన బాగా పనిచేశారని అదే స్పూర్తితో పార్లమెంట్ ఎన్నికలను విజవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీరక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి దాదాపు రెండు నెలలకు పైన ఉంటుందని అందువల్ల పోలీస్ సిబ్బంది,రెవెన్యూ అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆయుధాల తిరిగి సేకరణ కావచ్చు జైండోవర్ కేసులు కావచ్చు సమన్వయంతో పనిచేయాలని కోరారు.జిల్లా అధికారులు,తహశీల్దార్లు,ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్ లు తదితరులు వెబ్ మీటింగ్‌లో పాల్గొన్నారు.





పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయులు

## ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు

**వెల్దండ, మార్చి 18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్షల కేంద్రాలను విద్యాధికారులు 2 చోట్ల ఏర్పాటు చేశారు. ఒకటి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, మరోకటి మోడల్ పాఠశాలలో ఏర్పాటు చేశారు. జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 151 మందికి గాను 100 శాతం, మోడల్ పాఠశాలలో 210 మందికిగాను 100 శాతం విద్యార్థులు హజరైపరీక్షలు రాసినట్లు సీఎస్ శ్రావణ్‌కుమార్, రవికిరణ్‌లు తెలిపారు. ఎస్ఐరవి ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాలవద్ద 144 సెక్షన్ అమలు చేశారు. విద్యార్థులందరు సమయపాలన పాటించి మొదటి రోజు పరీక్షను ప్రశాంతంగా రాశారు.


హాల్‌టికెట్‌ను చుసుకుంటున్నా విద్యార్థులు

**రేవల్లి మార్చి18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.రేవల్లి మండలం నుంచి మొత్తం విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ఒకరు మాత్రమే గయా జర అయ్యారని అధికారులు తెలిపారు.పరీక్ష కేంద్రం వద్ద తాగునీరు, అత్యవసర ట్రీట్మెంట్ మెడికల్ సంబంధించిన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. పోలీసు భద్రతఏర్పాటు చేశారు.మండల కేంద్రంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ ఉంటుందని పేర్కొన్నారు.

**తెల్కపల్లి,మార్చి 18 ప్రభాతవార్త:** మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని మండల విద్యాధికారి ఎస్. చంద్రుడు నాయక్ తెలిపారు. మొత్తం మండలంలో నాలుగు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం మండలంలో నాలుగు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 788 మంది విద్యార్థులకుగాను 787 మంది విద్యార్థులు మొదటిరోజు పరీక్ష రాసినట్లు వారు తెలిపారు. ఒకరు గైర్హాజరైనట్లు తెలిపారు. సెంటర్ల వారిగా మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 216 మంది విద్యార్థులు, తెల్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 172మంది విద్యార్థులు,తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 210 మంది విద్యార్థులు, కెకె రెడ్డి ఉన్నత పాఠశాలలో 189 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు వారు తెలిపారు. ఒక్కొక్క పరీక్ష కేంద్రానికి డిపార్టుమెంట్‌ఆఫీసర్ చీఫ్ సూపరింటెండెంట్‌తో పాటు ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. పరీక్ష సెంటర్ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేసినట్లు వారు తెలిపారు.

**మక్తల్,మార్చి 18 ప్రభాతవార్త :** పదవ తరగతి వార్షిక పరీక్షలు ఇవాళ ఉదయం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలో మొత్తం ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా మొత్తం 1281 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9.30 గం.ల నుండి 12.30 గం.ల వరకు పదవ తరగతి పరీక్షలు కొనసాగనుండగా గంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు.ఆయా పరీక్షకేంద్రాల వద్ద విద్యార్థుల సందడి కనిపించింది. మొదటిసారి బోర్డు పరీక్షలు రాయనుండడంతో విద్యార్థుల్లో కొంత ఆందోళన కూడా కనిపించింది. విద్యార్థులతో పాటు వారి తల్లి దండ్రులు,కుటుంబ సభ్యులు,మిత్రులు పరీక్ష కేంద్రాల వద్దకు తరలివచ్చి విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించి పరీక్ష కేంద్రాలకు పంపించారు. మక్తల్‌లో పదవ తరగతి పరీక్షలకుగాను కేరళ హైస్కూలు సెంటర్‌లో 219 మంది విద్యార్థులకు అందరు హాజరయ్యారు. జడ్పీ బాలికల ఉన్నతపాఠశాలలో 240విద్యార్థులకు గాను, 239 మంది హాజరయ్యారు. జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 240 మందికి అందరు హాజరయ్యారు. బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో 189 మందికి గాను 188 మంది హాజరయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 200ల మందికి గాను అందరు హాజరు కాగా, అక్షర హైస్కూల్‌లో 193 మంది విద్యార్థులకు గాను189 మంది హాజరై నలుగురు గైర్హాజరు కాగా మొత్తం 1281 మంది విద్యార్థులకు ఆరు పరీక్షా కేంద్రాలకు మొత్తం ఆరుమంది విద్యార్థులు గైర్హాజరై 1275 మంది విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాశారు.పరీక్ష కేంద్రాలలోవిద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఎంఈఓ వెంకటయ్య ఆధ్వర్యంలో సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని ఆయా కేంద్రాలకు సమీపంలో ఎవరూ రాకుండా ఉండాలని పరీక్షలుప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని ఎస్సై, భాగ్యలక్ష్మిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

**మాగనూరు,మార్చి 18 ప్రభాతవార్త:** మాగనూరు మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్ష సజావుగానే జరిగింది. 222 మంది విద్యార్థులకు గాను 222 మంది హాజరు కావడం జరిగిందని ఎగ్జామ్స్ ఇంఛార్జి నాగార్జున తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తును పటిష్టంగా ఏర్పాటు చేసినట్లు మాగనూరు ఎస్సై చెప్పారు. విద్యార్థులకు 5 నిమిషాల సడలింపు ఉన్నకూడా 1గంట ముందుగానే పరీక్షకేంద్రాలకు చేరుకోవడం జరిగింది.

## పది పరీక్షలకు నలుగురు విద్యార్థులు గైర్హాజరు


పది పరీక్షలకు హాజరైన విద్యార్థినీ, విద్యార్థులు

**చిన్నచింతకుంట,మార్చి18 ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. సోమవారం తెలుగు పరీక్షను విద్యార్థులు ప్రశాంతంగారాశారు.మండలంలోని చిన్నచింతకుంట, వడ్డెమాన్ పరీక్ష కేంద్రాలకు పది పరీక్షలు వ్రాసే విద్యార్థులు పరీక్ష సమయానికి ముందే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్నారు. చిన్నచింతకుంట పరీక్ష కేంద్రంలో 281 మంది విద్యార్థులకు గాను అందరూ పరీక్షకు హాజరయ్యారు. వడ్డె మాన్ పరీక్ష కేంద్రంలో 200ల మంది విద్యార్థులకు గాను నలుగురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు.196 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్‌లు తెలిపారు. చిన్నచింతకుంట పరీక్ష కేంద్రాన్ని మండలతహసిల్దార్ కృష్ణయ్య తనిఖీ చేశారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని తెలిపారు.

## 32వ రోజు కొనసాగుతున్న దీక్ష

**రేవల్లి మార్చి18 ప్రభాతవార్త:** రేవల్లి మండల పరిధిలోని బండరావిపాకుల గ్రామం శ్రీ ఏదుల వీరాంజనేయ ప్రాజెక్టులో బండరావిపాకుల, కొంకలపల్లి 2015 లో ముంపునకు గురయింది.కొందరికి పునరావాసం డబ్బులు రాలేదు.ముగ్గురికి సంవత్సరాలు గడుస్తున్నా పరిహారం అందలేదు.32రోజుల నుంచి దీక్ష చేస్తున్న అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని అధికారుల తీరుకు నిరసనగా బాధితులు దీక్ష 32వ రోజుకు చేరింది.స్పందించడంలేదని వ్యక్తం చేస్తున్నారు.దీక్ష చేస్తూ వారి నిరసనను తెలియజేశారు.మందినెలలు గడుస్తూన్నామాకు పునరావసం డబ్బులు,కొత్త గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇవ్వడంలేదని పాత గ్రామంలో దొంగలబెడద ఉందనిమాకు భద్రతకల్పించాలని వారు కోరారు. అధికారులు స్పందించే వరకు దీక్ష విరమించేది లేదని అవస రమైతే దేనికైనా ముందుకు పోతాననిసుకుమార్‌రెడ్డి అన్నారు.ఒక నెంబర్ ఇచ్చారు.కానీ ఎలాంటి నష్టపరిహారం నగదును జమ్మ చేయలేదని అన్నారు. అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నాడు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్**



**ఇటిక్యాల,మార్చి 18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు రిటైర్డ్ మాజీ ఐపిఎస్ అధికారి ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఎస్పీ పార్టీకి రాజీనామా చేసి సోమవారం గజ్వేల్‌లోని ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో బిఆర్ఎస్ పార్టీలోకి చేరగా వారికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గులాబీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఇదే సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని బీఎస్పీ పార్టీ నుంచి పెద్ద ఎత్తున వందలాది మంది నాయకులు కూడా బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కూడా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిలు గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది.

## మర్రి కారులోనే..!

**- మల్కాజ్‌గిరి ఎంపీ టికెట్ ఇవ్వకపోవడమే కారణమా..**



**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 18, ప్రభాతవార్త:** ఇటీవల నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పార్టీని వీడుతున్నట్లు వచ్చిన వార్తలు వైరల్‌అయిన సంగతి తెలిసిందే. మల్కాజ్‌గిరి నుంచి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గా టికెట్ కేటాయిస్తారని ప్రచారం కూడా జరిగింది. అయితే మొన్న చేవేళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్ బీఆర్ఎస్‌ను వీడి సీఎం రేవంత్‌రెడ్డి,ఏఐసీసీ పెద్దలసమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో రాజకీయ సమీకరణాలు మారాయి. పట్నం సునీతా మహేందర్‌రెడ్డి ఇటీవలకాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో ఆమెకు మల్కాజ్‌గిరి ఎంపీ టికెట్ ఇస్తారంటూ పార్టీ శ్రేణుల ద్వారా తెలిసింది, ఈక్రమంలో మల్కాజ్‌గిరి టికెట్ అవకాశం లేని కారణంగా మర్రి తన పార్టీ మారే ఆలోచన విరమించుకున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

## చౌడేశ్వరి ఉత్సవాల్లో ఎద్దుల బండ్ల ఊరేగింపు

**ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి**





**బిజినపల్లి,మార్చి 18 ప్రభాతవార్త:** మంగనూరు గ్రామంలో చౌడేశ్వరి అమ్మ వారి ఉత్సవాల్లో ఎద్దుల బండ్ల ఊరేగింపు సోమవారం భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించారు. భక్తుల కొంగు బంగారంగా పిలుచుకునే చౌడేశ్వరి అమ్మవారి ఉత్సవాల్లో ఉమ్మడి జిల్లా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం ఆలయంలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణ మధ్య అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో ఆభరణాలతో అలంకరించారు. అనంతరం హోమ కార్యక్రమాలు నిర్వహించారు. యాదవ కులస్తుల ఆధ్వర్యంలో అమ్మవారికి చీర సారెలు సమర్పించారు. ఉత్సవాల్లో గ్రామ రైతులు అమ్మవారి భక్తులు తమ ఎద్దుల బండ్లను ప్రత్యేక ఆకర్షణగా తయారు చేసి అమ్మవారిఆలయం చుట్టు ఊరేగించారు. సోమవారం జరిగిన ఉత్సవాల్లో ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు. శివసత్తుల పూనకాలతో అమ్మవారిని భక్తి శ్రద్ధల మధ్య భక్తులు కొలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ మైనార్టీ సెల్ కమిటీ ఎన్నిక

**కొత్తకోట మార్చి 18 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణ మైనార్టీ సెల్ కమిటీని సోమవారం మండల పార్టీ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్తకోట కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మేస్త్రి శ్రీను,కొత్తకోట మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యులు ఎంఎ లతీఫ్,యండి ముజీబ్,ఎంఎ గఫార్, ఇమ్రాన్ ఖాన్ సమక్షంలో కొత్తకోట మైనార్టీ సెల్ ప్రెసిసడెంట్‌గా యండి ఎజాబ్ అలిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వైస్ ప్రెసిడెంట్ మహబూబ్ అలీ, జనరల్ సెక్రటరీగా యండి ఖైసార్,జాయింట్ సెక్రటరీ అబ్దుల్ ఖయ్యాం, మహమ్మద్ నయిూం,ట్రెజరర్ యండి అంజద్,పబ్లిక్ సెక్రటరీ మహమ్మద్ నజీమ్‌లను ఎన్నుకున్నారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మహమ్మద్ యూసుఫ్, యంమగ్బుల్,ఎండి చనుమియా,ఎండి అరిఫ్,కురేషి,మహమూద్ మియా, మహమ్మద్ ఖదీర్,మహమ్మ ఇషా,ఎండి పాషా,ఎండి షలి,ఎంఎ వహీద్, ఖలీల్ ఖాన్,అబ్దుల్ వాజిద్‌లను ఎన్నుకున్నారు.అదేవిధంగా యండి ఎజాద్ అలిమన దేవరకద్ర ఎమ్మెల్యే జిమధుసూదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తకోట టౌన్ ప్రెసిడెంట్ మేస్త్రి శ్రీను,అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులుకు సహకరించిన కమిటీ సభ్యులందరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కొత్తకోట టౌన్ జర్నల్ సెక్రటరీ అజహర్ అలి,ఎన్ఎస్‌యుఐ కొత్తకోట టౌన్ జాయింట్ సెక్రటరీ మహమ్మద్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిఓపై జరిగిన దాడికి నిరసన

**మాగనూరు,మార్చి 18 ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలం ఎంపిఓపై జరిగిన దాడికి నిరసనగా మాగనూరు మండల ప్రజా పరిషత్‌లో ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగామాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వంలో అన్నిశాఖల కంటే అత్యధికంగా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ఎప్పటి కప్పుడు ప్రజల ముంగిట్లో తీసుకువెళ్లి గ్రామాలను అభివృద్ధి దిశలో నడిపిస్తున్న శాఖ పంచాయతీరాజ్‌శాఖ,పంచాయతీరాజ్ శాఖలో అతి ముఖ్యమైన మండల పంచాయతీ అధికారిపై మండల పరిషత్ అధ్యక్షులు దాడిచేసి కొట్టడం అమానుషం.పంచాయతీరాజ్ శాఖలోస్థానిక సంస్థలప్రజా ప్రతినిధుల ఉద్యోగులుఅందరూ కలిసికట్టుగాగ్రామాల, మండలాలు అదే విధంగా రాష్ట్ర అభివృద్ధికి తనవంతు బాధ్యతలను చేపడుతున్నారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని దాడిచేసిన ఎంపిపిపై కఠిన చర్యలు తీసుకోవాలనిభవిష్యత్తులో ఇలాంటిసంఘటనలు జరిగినట్లుం ఐతే మా కార్యాచరణను తెలియజేయాల్సి ఉంటుందని తెలుపుతూ నిరసన వ్యక్తం చేశారు.

## కొనసాగుతున్న దీక్ష

**రేవల్లి మార్చి18 ప్రభాతవార్త:** రేవల్లి మండల పరిధిలోని బండరావి పాకుల గ్రామం శ్రీ ఏదుల వీరాంజనేయ ప్రాజెక్టులో బండరావిపాకుల, కొంకలపల్లి 2015 లో ముంపునకు గురయింది.కొందరికి పునరావాసం డబ్బులు రాలేదు.ముగ్గురికి సంవత్సరాలు గడుస్తున్నా పరిహారం అందలేదు.32రోజుల నుంచి దీక్ష చేస్తున్న అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని అధికారుల తీరుకు నిరసనగా బాధితులు దీక్ష 32వ రోజు కు చేరింది.స్పందించడంలేదని వ్యక్తం చేస్తున్నారు.దీక్ష చేస్తూ వారి నిరసనను తెలియజేశారు.మందినెలలు గడుస్తూన్నామాకు పునరావసం డబ్బులు,కొత్త గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇవ్వడంలేదని పాత గ్రామంలో దొంగలబెడద ఉందనిమాకు భద్రతకల్పించాలని వారు కోరారు.ఒక నెంబర్ ఇచ్చారు.కానీ ఎలాంటి నష్టపరిహారం నగదును జమ్మ చేయలేదని అన్నారు. అధికా రులు ఈ సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నాడు.

# సిసి కెమెరాలతో ఎంతో ఉపయోగం

- గ్రామస్థులందరు కలిసి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం: జిల్లా ఎస్పీ రితిరాజ్
- పల్లెపాడులో సిసి కెమెరాలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**ఇటిక్యాల, మార్చి 18 ప్రభాతవార్త:** గ్రామస్థులందరు కలిసి సిసి ఏర్పాటు చేసుకొని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవడం అభినందనీయమని జిల్లా ఎస్పీ రితిరాజ్ అన్నారు. సోమవారం సాయంత్రం కోదండపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పల్లెపాడు గ్రామంలో గ్రామస్థులు అందరు కలిసి గ్రామ సంఘం ఆధ్వర్యంలో 3 లక్షల 50 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన 12 సిసి కెమెరాలను జిల్లాఎస్పీ రితిరాజ్ డీఎస్పీ సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ సిసి కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన రైతు సమితి సభ్యులను ఎస్పీ అభినందించారు. అనంతరం ఎస్పీ రితిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు మరింత చేరువవుతూ వారితో మమేకం కావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రితిరాజ్



సిసి కెమెరాల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ

తెలిపారు. దేశంలో తెలంగాణ పోలీస్‌శాఖ అగ్రభాగంలో ఉన్నదని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్నిస్థాయిల్లో వినియోగించుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ప్రజలతో మమేకం అవుతూ సత్వర న్యాయం అందించేలా పోలీసు అధికారులు చర్యలు చేపడతారని అన్నారు. ఈ సిసి కెమెరాల ఏర్పాటు సాంప్రదాయం పట్టణ ప్రాంతాలకే పరిమితంగా ఉండేదని ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలలో ప్రజల చైతన్యంతో ఏర్పాటు చేయడం అభివృద్ధికి నిదర్శనంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మారుమూల గ్రామంలోని ప్రజలు గ్రామంలోని సిసి కెమెరాల స్థాపనకు స్వచ్చందంగా ముందుకు రావడం సంతోషించదగ్గ విషయమని, గ్రామాలలో ఏర్పాటయ్యే సిసి కెమెరాలు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు అనుసంధానించబడతాయని గ్రామంలోని శాంతి భద్రతల విషయంలో, నేరాల చేదనలో, నేర నియంత్రణకు సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, సిసి కెమెరాలతో నేరాలను చేదించడంతో పాటు నేర రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవడానికి సులభ మార్గాలని అబిప్రాయపడ్డారు.మీ గ్రామంలో ఎలాంటి దొంగతనాలు జరిగిన గుర్తించడం సులభం అవుతుందని, ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, జిల్లాలోని ఇతర గ్రామాలలోని ప్రజలు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని సిసికెమెరాల స్థాపనకు ముందుకు రావాలని కోరారు.అలాగే గ్రామస్తులు అందరు కలిసి ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం అభినందనీయమని అలాగే రైతు సంఘం సమతి గ్రామ పాఠశాలలో విద్యార్థులకు మంచి వసతులు, ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో అలంపూర్ సిఐ రవిబాబు, కోదండపూర్ ఎస్సై స్వాతి, ఇటిక్యాల ఎస్సై వెంకటేష్, గ్రామ రైతుసమితి అధ్యక్షులు సత్యరెడ్డి, సభ్యులు శంకర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మురుగునీటి సమస్య పరిష్కరిస్తాం

**- మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి18, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని మురుగునీటి సమస్యను పరిష్కరిస్తామని మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ హామీ ఇచ్చారు. 22వ వార్డు మధురానగర్‌లో పర్యటించారు. వార్డు సిబ్బంది, నాయకులతో కలిసి



వార్డులో పర్యటిస్తున్న చైర్మన్ ఆనంద్‌గౌడ్



మురుగునీటిని పరిశీలిస్తున్న చైర్మన్ ఆనంద్‌గౌడ్

వార్డులో పర్యటించారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు.మురుగునీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటామన్నారు.మురుగునీరు ఎక్కడినుంచి వస్తుందనే విషయాలను ఆరా తీశారు. ఆయన వెంటకౌన్సిలర్ రష్మిత ప్రశాంత్ కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ గేమ్‌లకు బలి..

**- అప్పులు తాళలేక ఆత్మహత్య**

**జడ్చర్ల, మార్చి18, ప్రభాతవార్త:** ఆన్‌లైన్ మోసాలకు మరో యువకుడు బలయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. దామరగిద్ద మండలం కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన గోకం జనార్దన్ (23) భార్య జ్యోతితో కలిసి ఐదేండ్ల నుంచి జడ్చర్ల మండల పరిధిలోని పోలెపల్లిలో కిరాయి ఇంట్లో నివాసం ఉంటున్నారు. పోలెపల్లి సెజ్‌లోని హెటిరోలో కంపెనీలో జనార్దన్ ఎలక్ట్రికల్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమం లో గత కొన్ని నెలలుగా ఆన్‌లైన్‌లో గేమ్‌లు ఆడుతూ డబ్బులు పోగొ ట్టుకున్నాడు. అయినా వినకుండా పోయిన డబ్బులు సంపాదిస్తా అంటూ అప్పు చేసి మరీ ఆన్‌లైన్ గేమ్‌లు ఆడారు. దీంతో అప్పులు అధికంగా కావడంతో అప్పులు తీర్చే మార్గం కనిపించకా మనస్తాపం చెంది చేసేదేమి లేక సోమవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై మృతిని భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివానంద్‌గౌడ్ తెలిపారు.

# అడుగంటుతున్న జలం

- పడిపోతున్న భూగర్భజలాలు
- తగ్గుతున్న నీటినిల్వలు
- వేసవికి ముందే నీటి తిప్పలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 18, ప్రభాతవార్త:** గతేడితో పోల్చితే భూగర్భ జలం తగ్గినట్లు అధికారులు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో వేసవి రాకుండానే నీటి వనరులు తగ్గుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటుతున్నాయి. ఎండాకాలంలో నీటి ఎద్దటి తప్పనట్లే కనిపిస్తున్నది. ఈ ఏడాది వర్షాలు కూడా సక్రమంగా కురియకపోవడంతో జలాలు మరింత తగ్గుతున్నాయి. యాసంగికి ఎక్కువగా బోరు బావులపైనే ఆధారపడుతున్నారు రైతులు. ఇప్పటికే చాలా చోట్ల కుంటలు , చెరువులు, వాగులు ఎండిపోయాయి.



**వర్షపాతం తక్కువే నమోదు:** ఉమ్మడి జిల్లాలో సగటున 643మి.మీ వర్షం కురవాల్సి ఉంటుంది.అయితే 592మి.మీ వర్షపాత నమోదు కావడం గమనార్హం. -3శాతం తక్కువ వర్షపాతం నమోదు కావడంతో కూడా భూగర్భ జలాలు అడుగంటి పోవడానికి మరో కారణంగా చెప్పవచ్చు. అయితే నీటి వినియోగం కూడా క్రమంగా పెరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఎండలు ఇన్పటికే పెరగడంతో కుంటలు కూడా ఎండిపోతున్నాయి. దీంతో సాగునీటికి కూడా రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. బోర్లు ఉన్నవారుయాసంగి సాగులో నిమగ్నమయ్యారు.నిరంతరంగా బోరు బావుల వాడకం, దానికితోడు బోరు బావుల వృథా కూడా భూగర్భ జలాలు అడుగంటి పోవడానికి ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. దీంతో ఇటు రైతులే కాదు అటు సామాన్యులు సైతం తాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులకు దాపురించాయి.



**ఎలా లెక్కిస్తారంటే..:** 20 మీటర్ బిలో గ్రామ్ లెవల్(ఎంబీజీఎల్) లోతుకు నీళ్లు అడుగంటి పోతే ఆ మండలాల్లో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నట్లు నిర్ధరిస్తారు. అయితే అక్కడ నీటి ఎద్దడి తప్పదని భావించవచ్చు. అత్యల్పంగా కొత్తకోటలో 14ఎంబీజీఎం నమోదైనట్లు అధికారుల లెక్కల ద్వారా తెలుస్తున్నది. ముఖ్యంగా మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో నీటి మటాలు తక్కువగా ఉన్నాయి. అదేక్రమంలో రోజురోజుకు భూగర్భజలాలు పడిపోతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని చాలా మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొన్నది.

నాగర్‌కర్నూల్‌జిల్లాలోని అమ్రాబాద్‌లో 26.0, మహబూబ్‌నగర్‌జిల్లాలోని గండీడ్‌మండలంలోని 19.70, జోగులాంబ గద్వాల జిల్లాలోని ఉండవల్లిలో 19.50, నారాయణపేట జిల్లాలోని ధన్వాడమండలంలో19.55 ఎంబీజీఎల్ నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. ఉమ్మడి పాలమూరు వరప్రదాయిని జూరాల ప్రాజెక్టు నీళ్ల లేక వెలవెలబోతున్నది. ప్రాజెక్టులో 9.657 టీఎంసీలకుగానే ప్రస్తుతం 2టీఎంసీలు మ మాత్రమే నిల్వ ఉన్నాయి. గత యేడాది వర్షాలు సైతం ఆశించిన స్థాయిలో కురువకపోవడంతో జలశయాల్లో నీటిమట్టం భారీ స్థాయిలో పడిపోయాయి.ఎండాకాలం ప్రారంభం కాక ముందే ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో ఏం ప్రాజెక్టుల్లో నీరు ఆవిరిగా మారి మరికొంత నీటిమట్టం తగ్గడానికి ఆస్కారం ఏర్పడింది. అయితే భూగర్భ జలాలు రోజురోజుకు పడిపోతుండడంతోజనాలు సైతం ఆందోళన చెందుతున్నారు.వేసవికి ముందేనీటితిప్పలుతప్పేలాలేవని అధికారులు భావిస్తున్నారు.



## సీఎం రేవంత్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 18 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కులస్తుల కోసం ప్రత్యేకంగా మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్నూరు కాపు సంఘం తాలూకా అధ్యక్షులు తీగల సుభాష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కులస్థుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల సోమవారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్‌హాల్‌లో సీఎం రేవంత్‌రెడి , ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా తీగల సుభాష్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా మున్నూరు కాపు కార్పొరేషన్ కోసం ప్రభుత్వాలను విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని, అధికారంలోకి వచ్చిన మూ డు నెలల లోపే కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మున్నూరు కాపు కులస్థులలో వెనుకబడిన వర్గాలకు ఈ కార్పొరేషన్ ఎంతో మేలు చేకూరుస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డిలకు నియోజకవర్గ మున్నూరు కాపు తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు పాలమూరు సతీష్, జగదీ ష్, ప్రవీణ్, పాప, తీగల సురేంద్ర, పద్మమ్మ, వెంకటయ్య, నిరంజన్ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## బీడీ కార్మికుల వేతనాల పెంపుకై ఉద్యమాలకు సిద్ధం కావాలి

**అమరచింత,మార్చి 18,ప్రభాతవార్త :** బీడీ కార్మికుల వేతనాల పెంపు కోసం కార్మికుల పక్షాన కార్మిక సంఘాల ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని తెలంగా ణ బీడీ అండ్ సిగర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు,బుచ్చన్న,సిఐటి యు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్,రమేష్ పిలుపునిచ్చారు.సోమవారం అమరచింత మండల కేంద్రంలోని ఈనెల 19న చిన్న చింతకుంట మండలం లో జరిగే బీడీ కార్మికుల డిమాండ్ నోటీసు పాల్గొనాలని బీడీ కార్మికుల ప్రచా రం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఉమ్మడి పాలమూరు జిల్లాలో వేలాది మంది బీడీ కార్మికులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నాం"ని పెరుగుతున్న ధరల కలుగునంగా బీడీ కార్మికులకు కనీస వేతన కూలి పెం పు కోసం బీడీ యజమానులు కృషి చేయాలని వారు కోరారు.బీడీ కార్మికుల కూలి రేట్లు పెంపు గడువు రెండేళ్ల పూర్తయిందని బీడీ యజమానులు తక్షణమే స్పందించి బీడీ ఫ్యాక్టరీ యజమానులు తక్షణమే చర్చలు జరిపి కార్మికుల కు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.బీడీ కార్మికులకు పిఎఫ్,గ్రాడ్యువిటీ,బీడీ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని బీడీ కార్మికుల గుర్తింపు కార్డులో ఉన్న జీవన భృతి ఇవ్వడం లేదని వారన్నారు.బీడీ కార్మికుల కూలి పెంపు కోసం 19న చిన్న చింతకుంటకు భారీగా తరలిరావాలని వారు కార్మికులను కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్,విజయ్,ప్రకాశం,నిశాంత్,వెంకటన్న, అనంతమ్మ, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కొరత గత పాలకులేదే బాధ్యత..

**అమరచింత,మార్చి 18,ప్రభాతవార్త :** రైతులకు సాగునీరు కొరత గత పాలకు ల నిర్లక్ష్యం వల్లే ప్రాజెక్టులలో నీటి కొరత ఏర్పడిందని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు,వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం అమరచిం త మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలు టిఆ ర్ఎస్ ప్రభుత్వం పరిపాలన చేసిన ప్రాజెక్టులు,రిజర్వాయర్లు నిర్మించకపోవడం వల్ల రైతులకు సాగునీరు కష్టాలు ఏర్పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశా రు.గత ప్రభుత్వం పాలమూరులో ఉన్న ప్రాజెక్టులను పూర్తిగా విస్మరించి ఇప్పు డు బిఆర్ఎస్ నాయకులు సాగునీరు పై మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆ యన ఎద్దేవా చేశారు.జూరాల ప్రాజెక్టు జలాశయంలో పూడిక తీయకపోవడం వల్ల 17టీఎంసీలు ఉన్న ప్రాజెక్టు నీటి నిల్వ ఇప్పుడు 9 టీఎంసీలు నీళ్ల నిల్వ ఉండడం వల్ల జూరాల ప్రాజెక్టు కింద ఉన్న బోరుబావులు ఇంకిపోతున్నాయని తాగడానికి నీటి ఇబ్బందులు ఏర్పడతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జూరాల ప్రాజెక్టు నుంచి కొడంగల్,నారాయణ పేట ప్రాంతాలకు ఎత్తిపోతల పథకం ప్రారంభించ ఎడం వల్ల రైతుల కష్టాలు తీరుతాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన తో పాటు రైతు సంక్షేమ ప్రభుత్వమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అమరచింత పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు,శ్యామ్ పాల్గొన్నారు.

## ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఓటర్లకు అవసరమైన కనీస మౌళిక సదుపాయాలు ఉండాలి : అదనపు కలెక్టర్

**వనపర్తి టౌన్ మార్చి 18 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉం చుకొని సోమవారం ఉదయం వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలంలోని 262,263,264,267 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.పోలింగ్ కేంద్రా ల్లో ఉన్న మౌళిక వసతులను పరిశీలించారు.ప్రతి పోలింగ్ స్టేషన్‌లో విద్యుత్ సౌకర్యం,త్రాగు నీరు,మరుగుదోడ్లు,పరిశుభ్రత తో పాటు పోలింగ్ రోజున నీడ కొరకు షామియానా వేయిం చే విధంగా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగులకు ర్యాంప్ బాగుండాలని,పోలింగ్ రోజున అవసరం మేరకు చక్రాల కుర్చీలు, వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అనంతరం వనపర్తి పట్ట ణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో జరుగుచున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు.తహాశీల్దార్ యాదగిరి,ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.